3. కృతజ్ఞత లేనివారు – వేలకొలదిగ కూలినను
కృపా వాక్యమునకు – సాక్షులమై – కృప వెంబడి కృప పొందెదము॥ఆనంద॥

4. ఆనందం – ఆనందం యేసుని చూచె క్షణం ఆసన్నం
ఆత్మానంద భరితులమై – ఆగమనాకాంక్షతో సాగెదన్ ॥ఆనంద॥

# 630

ప॥ ఆనందం – ఆనందం – దినదినం ఆనందం
యేసురాజు నా స్వంతమాయెనే – యీ లోకమందు
స్వంతవాడాయెనే నా మదిలో స్వంతమాయెను (2)

అ॥ప॥ ఆ....ఆనందమే – పరమానందమే – ఇది నా గొప్ప భాగ్యమే
॥యీ లోకమందు॥

1. తొలి బాల్యవయసులో – నన్ను గుర్తించినాడు
దూరంపోయిన కనుగొన్నాడు (2) – తన ప్రాణమును
నాకర్పించి – జీవం పొందుకొనుమని చెప్పెను ॥ఆ..ఆనందమే॥

2. ఏ స్థితిలోనైనా ప్రభు ప్రేమతో – నన్ను విడువక కాపాడును
నన్ను నమ్మి యిచ్చిన బాధ్య – తను ప్రభువు
వచ్చువరకు – కాచుకొందును ॥ఆ...ఆనందమే॥

3. ప్రభువు వచ్చుదినమున – తనచేయి చాచిప్రేమతో
పిలిచి చేర్చుకొనును – ప్రభువు సమూహమందు
అచ్చటాయనతో ఆడిపాడి సంతోషించెదన్ ॥ఆ..ఆనందమే॥

# 631

ప॥ ఇదిగో నీ రాజు వచ్చుచుండె – సీయోను కుమారి
సంతోషించు – యెరుషలేం కుమారి ఉల్లసించు ॥ఇదిగో॥

1. నీదురాజు నీతితో దోషమేమియు లేకయే
పాపరహితుడు ప్రభు – వచ్చు చుండె ॥ఇదిగో॥





2. రక్షణగలవాడుగ – అక్షయుండగు యేసుడు
ఇచ్ఛతోడ యెరుషలేం – వచ్చు చుండె ॥ఇదిగో॥

3. స్వాతికుండు యీభువిన్ – అత్యంతమగు ప్రేమతో
నిత్యరాజు నరులకై – వచ్చుచుండె ॥ఇదిగో॥

4. దీనవరుడు నీ ప్రభు – ఘనత కలిగిన దేవుడు
ప్రాణమీయ పాపులకై – వచ్చుచుండె ॥ఇదిగో॥

5. ఇలను గాడిదనెక్కియే – బాలుర స్తోత్రములతో
బలుడగు నీ ప్రభు – వచ్చుచుండె ॥ఇదిగో॥

6. దావీదు కుమారుడు – దేవుడు పాపులకు
జయగీతములతో – వచ్చుచుండె ॥ఇదిగో॥

7. యేసుని ప్రేమించుచు హోసన్న పాడెదము
యేసుడిల వచ్చుచుండె – హల్లెలూయ ॥ఇదిగో॥

# 632

ప॥ ఇదియే సమయంబు రండి యేసుని జేరండి –
ఇక సమయము లేదండి – రండి రక్షణ నొందండి

1. పాపులనందరిని – తన దాపున చేర్చుటకై
ప్రాణము దానముగా తన ప్రాణము నిచ్చెనుగా
మరణపు ముల్లును విరిచి – విజయము నిచ్చెనుగా ॥ఇక॥

2. రాజుల రాజైన యేసు రానై యుండెనుగా
గురుతులు జరిగెనుగా – మీరు సరిగా చూడండి
తరుణముండగానే – మీరు తయ్యారవ్వండి ॥ఇక॥

3. బుద్ధి లేని కన్యకలవలె – మొద్దులుగానుంటె
సిద్దెలలో నూనెపోసి – సిద్ధపడకపోతే
తలుపులు తట్టినను – మీకు తెరువడు సుమ్మండి ॥ఇక॥

4. వెలుపటనుంటేను మీరు వేదన నొందెదరు –
తలుపులు తట్టినను – మీకు తెరువడు సుమ్మండీ
మిమ్మును ఎరుగను – మీరెవరో పొమ్మనును ॥ఇక॥